



శ్రీ గురు చరణ కమలేభ్యోనమః

**శాకంభరీ సాధన** (28th Dec 2025 - 3rd Jan 2026)

---

## ఆకస్మిక ధన ప్రాప్తి సిద్ధి అనుష్టానం

**పరాశర ఉవాచ:**

సింహాసన గత శుక్రః సంప్రాప్య త్రి దివం పునః | దేవ రాజ్యే స్థితో దేవీం తుష్టాబ్జ కరాం తతః

**ఇంద్ర ఉవాచ:**

నమస్తే సర్వ భూతానాం జననీమబ్ధి సంభవామ్ | శ్రియమున్నిద్ర పద్మాక్షీం విష్ణువక్షః స్థల స్థితాం

పద్మాలయాం పద్మకరాం పద్మపత్ర నిపేక్షణాం | వందే పద్మముఖీం దేవీ పద్మనామ ప్రియామహమ్

త్వం సిద్ధిస్త్వం స్వధా స్వాహా సుధా త్వం లోకపావనీ | సంధ్యా రాత్రిః ప్రభా భూతిర్మేధా శ్రద్ధా సరస్వతీ

యజ్ఞ విద్యా మహావిద్యా గుహ్యవిద్యా చ శోభనే | ఆత్మవిద్యా చ దేవీ త్వం విభుక్తిఫలదాయినీ

ఆన్వీక్షికీ త్రయీ వార్తా దండనీతీ స్త్వమేవ చ | సౌమ్యా సౌమ్యైర్జగద్ రూపైస్త్వయైతద్ దేవి! పూరితమ్

కా త్వన్యా త్వమృత దేవీ! సర్వయజ్ఞమయం వపుః | అధ్యాస్తే దేవదేవస్య యోగీ చింత్యాం గదా భృతః

త్వా దేవీ! పరిత్యక్తం సకలం భువన త్రయమ్ | వినిష్ట ప్రాయమ్ భవత్ త్వయేదానీం సమేధితమ్

దారాః పుత్రాస్తథాగార సహృదాన్య ధనాదికమ్ | భక్త్యేతన్మహాభాగే! నిత్యంత్వద్ వీక్షణాన్నృణాం

న తే వర్ణాయితుం శక్తా గుణాన్ జిహవాపి వేదసః ప్రసీద దేవి పద్మాక్షీ! నాస్మాంస్త్యాక్షీః కదాచన.

( శాకాంబరి జయంతి సందర్భంగా ఆకస్మిక ధన ప్రాప్తి సిద్ధి కొరకు ఆ రోజు రాత్రి ఆసనం పైన కూర్చుని చందనంతో అష్టదళ కమలాన్ని వెండి ప్లేట్లలో గీసి దాని పైన ఆకస్మిక ధన ప్రాప్తి శాకాంబరి యంత్రాన్ని స్థాపించి ఎదురుగా శుద్ధమైన నెయ్యి దీపాన్ని వెలిగించి యంత్రంపై పుష్పంతో పూజించి దీపంపై దృష్టి కేంద్రీకరించి ఈ స్తోత్రాన్ని 11సార్లు మూడు రోజులు పఠించాలి.)

---

### శాకంభరీ స్తోత్రం (21 సార్లు)

సిద్ధిదా బుద్ధి దాత్రీచ సదా సిద్ధి నిషేవణీ | మాలతా మాల్య యుక్తాచ దర్గా దుర్గార్తి నాశినీ ||

వృద్ధిదా బుద్ధిదాత్రీచ సదా సంకట నాశినీ | జనని లోక మాతాచ కులజ్ఞా కుల - పాలినీ ||

దయారూప హృదిస్థాచ పృజ్యాచ కులపూజనీ | సదారాధ్య సదాధ్యేయా సదా సంకట - నాశినీ ||

మాయా - రూపా స్వరూపాచ భక్తానుగ్రహకారిణీ | కులార్చికా మహా-దేవీ దేవానాం సుఖదాయినీ||

సర్వ స్వరూపా సర్వాచ సర్వేషాం సుఖదామతా | కళ్యాణి కల్పరూపాచ కళ్యాణీ సేవితా సదా ||

(మంత్ర జపం ప్రారంభించే ముందు సాధకులు చేతిలో నీళ్లు తీసుకుని ఈ విధంగా సంకల్పం చేయాలి:
ఈరోజు శాకంబరి సిద్ధి రోజు సందర్భంగా, శాకాంబరి పూజ చేసి, భగవతి శాకాంబరి యంత్రాన్ని తమ ఇంట్లో స్థాపన చేస్తూ, భగవతి శాకంబరీని మీ శరీరంలో సమాహితం చేసుకుంటూ, సాధకులు వారి యొక్క కోరికను చెప్పుకుంటూ జీవితంలో ఎటువంటి న్యూనత ఉన్నా అవన్నీ తొలగిపోయి అనుకున్నవి జీవితంలో పొందుటకు సంకల్పం చేసి, చేతిలో ఉన్న నీళ్లను భూమిపైన వదిలివేయాలి.
దాని తర్వాత ఈ క్రింది శాకాంబరీ మహా మంత్రం )

### శాకాంబరీ మహా మంత్రం (11 మాలల జపం - హకీక్ మాలతో)

## ఓం ఐం క్లీం శాకంభరీ మహాదేవ్యై క్లీం క్లీం ఐం ఫట్

( మంత్ర జపం పూర్తి అయిన తర్వాత మాత దుర్గా దేవి లేదా ఏదైనా అమ్మవారి ఆరతి చేసి శాఖంబరి దేవి ఎదురుగా పెట్టిన నైవేద్యాన్ని ఇంట్లో అందరికీ పంచి పెట్టాలి. తర్వాత శుద్ధమైన నెయ్యితో నూట ఎనిమిది సార్లు పై మంత్రంతో ఆహుతులు వేయాలి. ఈ విధానం సాధన పూర్తి అయిన తర్వాత ఒకకుమారి కన్యను ఇంటికి పిలిచి భోజనం పెట్టి శక్తి అనుసారం వస్త్రము దక్షిణ ఇవ్వాలి. ఈ సాధన ద్వారా ఎటువంటి ఇబ్బందులు మరియు దుఃఖము ఉన్న, వాళ్ల జీవితంలో అన్ని తొలగిపోతాయి.)

---

భవదీయుడు - శ్రీ నిఖిల్ చేతనా కేంద్రం, హైదరాబాద్, తెలంగాణ - మొబైల్ నెంబర్ 9391029811, 9849069834